# అనుకోకుండా

స్వాతి కుమారి బండ్లమూడి



**మ్యూజింగ్:** అనుకోకుండా (6)

**రచన:** స్వాతి కుమారి బండ్లమూడి

ప్రచురణ: కినిగె పత్రిక http://patrika.kinige.com

కాలం: ఆగస్టు 2014

శాశ్వత లింకు : http://patrika.kinige.com/?p=3198

©Author.

**What can you do with this document?**

Read it!
Store this PDF on your device.
Share the link with your friends
Share this PDF with your friends via personal communication (e.g. email)
Take printouts for personal use

**What is not allowed by Owner of this document?**
Editing the document. No page to be removed or added.
Distributing to public (instead kindly share the link to Kinige given above)

నదంటే నమ్మకం ఉండేది. వరదొచ్చి ఊరిని కావలించుకుంది. ఇక పడవతో పని లేదు, వంతెన కూడా కట్టుకోవద్దు.

★

ఏం లేదిప్పుడు – చినుకుల్ని చూస్తే వణుకు తప్ప
నీటిలాంటి నెత్తురు తప్ప
రంగులేం లేవు – నలుపు కూడా.
వస్తువుల్ని దాచుకోవడమూ రాదు
గాజుసీసాలో పొగమంచు ఒకటే – గుర్తుగా.

★

బాగుండటం మాత్రమే బాగుంటుందని నీకెవరు చెప్పారో కానీ, బాధుండటమే బతికుండటం కదా? ఈసారి ఇలా చేసి చూద్దాం – ఊలుబంతి అద్దానికి అతుక్కున్న అందమైన బొమ్మొకటి గీద్దాం. అద్దమే నిజమనీ, అందమంతా నీడ అని, బంతి కంటే బొమ్మే బావుంటుందని తెలుసు కాబట్టే ఇంకా రంగులు పారబోసుకోలేదని సంజాయిషీ చెప్పుకుందాం.

★

భోరుమని వాన. ఇంకా ఏదో నిండలేదు కదూ? ఏడారి ఇసుక లోపల్నుండి చెమ్మగిల్లే ముందు పైన నడిచి వెళ్ళిందెవరో గుర్తు రావట్లేదు కదూ? ఏవో కొత్త పదాల కోసం చూపుడు వేలుతో అడ్డగీతలు గీస్తున్నప్పుడు కాగితం కాసేపు కలవరపడటం గమనించావా? పోనీ చెప్పులు విప్పిన కాసేపటికి గుమ్మంలో చలిగాలి వణక్కపోవడమూ?

ఏమోనబ్బా! ఈ కాసేపూ మాత్రం ప్రాణాలంటే పెదాలనే అర్థం.

★

For Latest Telugu Books - Visit now:
Kinige.com